www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 21 అక్టోబర్ 2023
5

నేడు ప్రత్యేక లోక్ అదాలత్

కడప : ప్రత్యేక లోక్ అదాలత్‌ను ఈనెల 21 న జిల్లా వ్యాప్తంగా ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించనున్నామని, ప్రజలు, కక్షిదారులు సద్వినియోగం చేసుకొని సత్వర న్యాయం పొందాలని మొదటి అదనపు జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఇంచార్జ్ చైర్మన్ జి. గీత తెలిపారు. ప్రత్యేక లోక్ అదాలత్‌లో మోటార్ వాహనా ప్రమాదాలు, రెవెన్యూ కేసులు మాత్రమే రాజీ చేసుకోవచ్చును అని తెలిపారు. పూర్తి సమాచారం కోసం 08562-258622, 244622లలో కానీ, ఈమెయిల్ districts.ecourts.gov.in/Kadapa, dlsakdp@gmail.com ద్వారా గాని సంప్రదించవచ్చునని తెలిపారు. కక్షిదారులు ప్రత్యేక లోక్ అదాలత్‌లో తమ కేసులను రాజీ చేసుకుని సత్వర న్యాయం పొందవచ్చు అని తెలిపారు. న్యాయవాదులు, ఇతర అధికారులు ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ను వినియోగించుకోవచ్చునని తెలిపారు.

యుటిఎఫ్ దీక్షలు భగ్నం

నాయకులను రిమ్స్‌కు తరలించిన పోలీసులు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సిపిఎస్, జిపిఎస్ వద్దు ఒపిఎస్ అమలు చేయాలంటూ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ్‌కుమార్, పాలెం మహేష్‌బాబు, సహాధ్యక్షులు రవికుమార్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సుదర్శన్ ఈ నెల 19న ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షలు చేపట్టిన నాయకుల ఆరోగ్యం 20వ తేదీ రాత్రి బాగా క్షీణించింది. దీంతో తాలూక సిఐ ఆధ్వర్యంలో యుటిఎఫ్ నాయకుల దీక్షలను భగ్నం చేశారు. చికిత్స నిమిత్తం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలను భగ్నం చేసినా ఒపిఎస్ అమలు చేసేవరకు పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఉద్యోగులను వేధిస్తే పుట్టగతులుండవ్

ఉద్యోగ, ఉపాధ్యాయులను వేధిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పుట్టగతులుండవని తెలుగుదేశం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు అలంఖాన్ పల్లె జి.లక్ష్మీ రెడ్డి హెచ్చరించారు. సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలోని యుటిఎఫ్ భవన్‌లో చేపట్టిన రెండవ రోజు ' నిరవధిక నిరాహార దీక్షలను" సందర్శించి మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా జి.లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ సాధారణ ప్రజలనే కాకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులతో సహా అన్ని వర్గాలను వంచించిన ఘనత ఒక్క జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత ఎన్నికలకు ముందు రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యోగులు అడగకుండానే అధికారంలోకి వచ్చిన వారంలోపే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని మాట ఇచ్చిన విషయం వాస్తవం కాదా అని నిలదీశారు. దీక్షలకు సంఘీభావంగా పాల్గొన్న ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రమణారెడ్డి, వై.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పాత పెన్షన్ అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం తగదన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తే ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందని ప్రజలను తప్పుదారి పట్టించడం దుర్మార్గమన్నారు. చిన్న చిన్న రాష్ట్రాలు, ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తుంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎందుకు చేయలేకపోతున్నదో సమాధానం చెప్పాలన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి బి.రాజశేఖర్ రాహుల్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.డి.దేవదత్తం మాట్లాడుతూ పాత పెన్షన్ అమలు కోసం దీక్షలు చేపట్టిన నాయకుల ఆరోగ్యాలు క్షీణిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. దీక్షలు చేపట్టిన వారికి కనీసం వైద్య పరీక్షలు చేపట్టకపోవడం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ఈ ప్రభుత్వ వైఖరిని తేట తెల్లం చేస్తున్నదన్నారు. దీక్షలు చేపట్టిన వారికి ఏదైనా హాని జరిగితే ఈ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్, ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, సహాధ్యక్షుడు వై.రవికుమార్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సి.సుదర్శన్ దీక్షలో కొనసాగుతున్నారు. రెండవ రోజు వారి ఆరోగ్య పరిస్థితి దిగజారింది. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఓబుల్ రెడ్డి, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు డి.సుజాత రాణి, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ,యస్.ఎజాజ్ అహ్మద్, వి.పర్వీన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.రూతు ఆరోగ్యమేరి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, సిపిఎస్ జిల్లా కో-కన్వీనర్స్ అయ్యవారు రెడ్డి, కె.కరీముల్లా ఆర్.యు.పి.పి జిల్లా ట్రెజరర్ బాల నరసింహులు, ప్రముఖ జాతీయ ఉర్దూ కవి సర్తాజ్ ఫైజీ, ప్రముఖ ఆధునిక కవి మజ్జారి చెన్నకేశవులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ నాయకులు మాదన విజయ్‌కుమార్‌ను ఆస్పత్రికి తరలిస్తున్న పోలీసులు

కాశినాయన ఎస్ఐని సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

అకెంగుండ్ల రెవెన్యూ పొలంలో 235 ఎకరాల ప్రభుత్వ భూములను తప్పుడు రికార్డులు సృష్టించుకుని అనుభవిస్తున్న హైదరాబాద్ చెందిన భూకబ్జాదారుడు శ్రీనివాసులు రెడ్డికి సహకరిస్తున్న కాశినాయన మండల ఎస్ఐ హరిప్రసాద్‌ను సస్పెండ్ చేయాలని భూ పోరాట సాధన కమిటీ జిల్లా కన్వీనర్ బి. నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. అన్వేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశినాయన మండలం అకెంగుండ్ల రెవెన్యూ గ్రామం సర్వేనంబర్ 146,147 ప్రభుత్వ భూమిని యంబడి పోలయ్య దళితుడు సాగు చేస్తున్నడని, ఆ భూమిలో తప్పుడు రికార్డు పత్రాలను సృష్టించి హైదరాబాదుకు చెందిన శ్రీనివాసులు రెడ్డి అనే స్థానికేతరుడిఇ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలుస్తుందన్నారు. పది సంవత్సరాలుగా ఈ భూమిలో బోరు బావి తవ్వించుకుని, విద్యుత్ మోటర్ తగిలించుకుని వ్యవసాయం చేస్తున్న పోలయ్య అనే దళితుని దౌర్జన్యం చేసి భూమిని అక్రమించుకోవడానికి యత్నిస్తున్నాడని వాపోయారు. ఈ విషయంపై గతంలో అనేక పర్యాయాలు రెవెన్యూ అధికారులకు తెలియజేసిన శ్రీనివాసులు రెడ్డి పైన ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. 235 ఎకరాలు పైన శ్రీనివాసులురెడ్డి ఆధీనంలో ఉందని, భూకబ్జా కేసు నమోదు చేసి అక్రమ రిజిస్ట్రేషన్ కు సహకరించిన రెవెన్యూ అధికారులను తక్షణం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి సంబంధం లేని కాశినాయన మండలం ఎస్ఐ హరిప్రసాద్ రెవెన్యూ విషయంలో జోక్యం కల్పించుకుని భూకబ్జాదారునికి వత్తాసు పలుకడం శోచనీయమన్నారు. పెద్ద ఎత్తున భూకబ్జాదారుడైన శ్రీనివాసులు రెడ్డి వద్ద డబ్బులు తీసుకుని అవినీతికి పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అవినీతి పాల్పడి భూకబ్జాదారులకు అండగా నిలుస్తున్న రెవెన్యూ అధికారులు, పోలీసుల మీద సమగ్రంగా విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పేద దళితులని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సురేష్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు యంబడి పోలయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న భూ పోరాట సాధన కమిటీ జిల్లా కన్వీనర్ బి.నారాయణ

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి -ఖాజీపేట

అప్పుల బాధ తాళలేక మండలానికి చెందిన రైతు జేష్టాధి రామసుబ్బయ్య (37) ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ రాజేశ్వర్‌రెడ్డి కథనం మేరకు... నాగసాని పల్లె గ్రామానికి చెందిన రామసుబ్బయ్య తనకున్న ఎకరా పొలంతోపాటు మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని ప్రతి సంవత్సరమూ వరి పంట సాగు చేసేవాడు. సాగు చేసిన ప్రతి సారీ నష్టాలు రావడంతోపాటు అప్పులు కూడా పెరిగిపోయాయి. వ్యవసాయం గిటుబాటు కాకపోవడంతో ఇటీవల గూడ్స్ ఆటోను ఫైనాన్స్‌లో తీసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఒకవైపు పంట కోసం చేసిన అప్పులు, ఆటో కంతులు కట్టలేక అప్పుల భారం అధికమైంది. సుమారు 5 లక్షల వరకు అప్పులు చేశాడు. అప్పుల వారి నుంచి ఒత్తిడి అధికం కావడంతో చేసేదేమీ లేక శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం మైదుకూరు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పరిస్థితి విషమించి మృతిచెదాడు. మృతుడికి భార్య ఓబులమ్మ, కుమార్తె ఉన్నారు. మృతురాలి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

రామసుబ్బయ్య (ఫైల్‌ఫొటో)

వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఆర్‌డిఒ ఆకుల వెంకటరమణ

వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి-కలసపాడు

మండలంలోని సిద్ధమూర్తిపల్లె వద్ద ఉన్న వివాదంలో ఉన్న స్థలాన్ని బద్వేల్ ఆర్‌డిఒ ఆకుల వెంకటరమణ పరిశీలించారు. శుక్రవారం ప్రజా సమస్యలపై కలసపాడు మండలానికి విచ్చేసిన ఆయన మొదట సిద్ధమూర్తి పల్లె వద్ద నున్న స్థలాన్ని పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం లింగమయ్య కొండ స్వామి దగ్గరికి వెళ్లే దారిలో ఆర్చి కట్టుకునేందుకు తగిన స్థలం ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రభుత్వ భూమిలో ఆర్‌డిఒ ప్రమేయం లేకుండా, ఎవరైనా సాగు, కట్టడాలుచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్వే నెంబర్ 276 బిలో 2015 నుంచి 8 సార్లు సర్వేయర్లు వచ్చి సర్వే చేయించిన ఫలితం లేదని బాధితుడు ప్రవీణ్ ఆర్‌డిఒకు వివరించారు. తనకు రిజిష్టర్ అయిన భూమిని ఇతరులకు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. అందరికీ న్యాయం చేస్తామని ఆర్‌డిఒ పేర్కొన్నారు. ఆయన వెంట తహశీల్దార్ రవీంద్రారెడ్డి, విఆర్ఒలు ఉన్నారు.

ఎస్‌టి కాలనీకి దారి ఏర్పాటు చేయాలి

మండలంలోని తెల్లపాడు ఎస్ కాలనీకి దారి ఏర్పాటు చేయాలని స్థానికులు ఆర్‌డిఒకు విన్నవించారు. ఈ సందర్భంగా గ్రామస్తుడు పెద్ద నరసింహులు మాట్లాడుతూ ఎస్‌టి కాలనీకి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నామని, గతంలో అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని వాపోయారు. తమరైనా స్పందించి దారి సమస్యను పరిష్కరించాలని ఆర్‌డిఒకు విజ్ఞప్తి చేశారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిమ్ సోదరులు

మారణకాండను ఆపాలి

ప్రజాశక్తి - బద్వేలు

పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణ కాండను ఆపాలని ముస్లిమ్ సోదరులు కోరారు. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణ కాండ ఆపాలని డిమాండ్ చేస్తూ స్థానిక మహబూబ్ నగర్ వీధిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ముస్లిమ్ సోదరులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కడప జిల్లా ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, బద్వేల్ పట్టణ ఆవాజ్ అధ్యక్షులు సత్తార్ , బద్వేల్ పట్టణ కెవిపిఎస్ అధ్యక్షులు గిలక రాజు, బద్వేల్ పట్టణ డివైఎఫ్ఐ కార్యదర్శి నాగార్జున ,బద్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ నెంబర్ మాబు సాహెబ్, ఫిరోజ్ మాట్లాడుతూ 1945 రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీ అధ్యక్షుడైన హిట్లర్ 60 లక్షల మంది యూదులను అతి కిరాతకంగా హత్యలు చేయించి వారిని అంతమందించాడని చెప్పారు. కొంతమంది యూదులను ప్రాణబిక్షపెట్టి వదిలేశాడని, మిగిలిన యూదులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఇతర దేశాల్లో తలదాచుకుని అమెరికా, ఫ్రాన్స్, క్యూబా , కెనడా,తోపాటు ఇతర దేశాలకు ఓడల్లో దేశ సరిహద్దుల్లో వెళ్లారన్నారు. 1947 లో పాలస్తీనా ప్రజలు మానవతా దృక్పథంతో ఆ యూదులను తలదాచుకొనుటానికి దేశంలోకి అనుమతించి విశాల హృదయంతో వారికి స్థలాలు ,ఇండ్లు, కేటాయించారన్నారు. కృతజ్ఞత మరిచిన యూదులు పాలస్తీనా ప్రజల భూములు ఆక్రమించుకొని వారి ఇళ్లను ధ్వంసం చేస్తున్నారని పేర్కొన్నారు. నేడు బాంబులు వేసి పాశవికంగా హత మారుస్తున్నారని, నేడు పాలస్తీని ప్రజలు సర్వం కోల్పోయారని చెప్పారు. ఇప్పటికైనా ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని చర్చలు జరిపి ఈ యుద్ధం ఆపాలని కోరారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు నాగూర్, కమల్ బాష , బాదుల్లా ,మౌలాలి, ముస్లిం సహోదరులు పాల్గొన్నారు.

214 పరుగులకు కర్నూలు ఆలౌట్

ప్రజాశక్తి - కడప

కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో జరుగుతున్న మ్యాచ్‌లో 2 వికెట్ల నష్టానికి 76 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన కర్నూలు జట్టు మొదటి లింక్స్ లో 59.3 ఓవర్లలో 214 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఆ జట్టులోని మనోజ్ రాజు 75 పరుగులు చేశాడు. నెల్లూరు జట్టులోని పెంచల నారాయణ 4, అఖిల్ సాలుంకే 5 వికెట్లు తీసుకున్నారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన నెల్లూరు జట్టు ఆట ముగిసే సమయానికి 43.0 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. ఆ జట్టులోని పి. సుబ్రహ్మణ్యం 64 పరుగులు చేశాడు. కర్నూలు జట్టులోని పి. కనీష్ 4, ఇస్మాయిల్ 2 వికెట్లు తీసుకున్నారు.

296 పరుగులకు కడప జట్టు ఆలౌట్

కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో జరుగుతున్న మ్యాచ్‌లో 8 వికెట్ల నష్టానికి 286 పరుగుల ఓవర్ నైట్ స్కోర్ తో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన కడప జట్టు 95.4 ఓవర్లలో 296 పరుగులకు అయింది. ఆ జట్టులోని ఆదిల్ హుస్సేన్ 84 పరుగులు చేశాడు. చిత్తూరు జట్టులోని దీపన్ సాయినాథ్ 4, మల్లేషన్ 4 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన చిత్తూరు జట్టు ఆట ముగిసే సమయానికి మొదటి ఇన్నింగ్స్ లో 83.0 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 387 పరుగులు చేసింది. ఆ జట్టులోని వై. తేజ రెడ్డి అద్భుతంగా బ్యాటింగ్ లో రాణించి 152 పరుగులు చేశాడు. కడప జట్టులోని ఆదిల్ హుస్సేన్ వికెట్లు 3, ఆసిఫ్ హుస్సేన్ 3 వికెట్లు తీసుకున్నారు.

తలపడుతున్న కర్నూలు-నెల్లూరు జట్లు

ఆర్‌డిగా రత్నకుమారి

- నేడు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-కడప ప్రతినిధి

వైద్య ఆరోగ్య శాఖ నూతన డైరెక్టర్‌గా రత్నకుమారి నియమితులయ్యారు. రెగ్యులర్ ఆర్డీ లేకపోవడం వల్ల రిక్రూట్ మెంట్లు, ఉద్యోగుల బదిలీలు, ఇతర పాలనాపరమైన బాధ్యతలు నిర్వహణలో ఎదుర వుతున్న ఇబ్బందులపై ప్రజాశక్తిలో పలుకథనాలు ప్రచురితమైన సంగతి తెలిసిందే.ఈనేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం స్పందించి రెగ్యులర్ ఆర్డీగా రత్నకుమారిని నియమించింది. ఈమె పశ్చిమగోదావరి జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఒగా పని చేస్తూ ఉద్యోగోన్నతిపై వచ్చినట్లు సమాచారం. పది రోజుల కిందట రాష్ట ప్రభుత్వం రెగ్యులర్ ఆర్డీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. వారం రోజుల సుధీర్ఘ తర్జనభర్జనల అనంతరం శుక్రవారం నూతన ఆర్డీ జిల్లాకు చేరుకోవడం విశేషం. ఈమేరకు శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఏదేమైనా రెగ్యులర్ ఆర్డీ నియామకంతో వైద్య ఆరోగ్య శాఖ పనితీరు మెరుగవుతుందేమో వేచి చూడాల్సి ఉంది.

శుభాకాంక్షలు తెల్పుతున్న నాయకులు

నూతన ఆర్‌డికి శుభాకాంక్షలు

వైద్యఆరోగ్యశాఖ నూతన ఆర్డీగా నియమితులైన డా.రత్నకుమారిని మెడికల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆదాల వెంగల్ రెడ్డి, మేసా ప్రసాద్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా వారు తమ వంతుగా శాఖాపరమైన సహకారం అందిస్తామని తెలిపినట్లు సమాచారం.

సమాధులను కాపాడండి

ప్రజాశక్తి - కడప అర్బన్

యాకూబ్ సాహెబ్ శ్మశాన సమాధులను కాపాడాలని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు కోరారు. శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ మాట్లాడుతూ యాకూబ్ సాహెబ్ మసీదు శ్మశానం ఏర్పడి 150 సంవత్సరాలు కావస్తుందని పేర్కొన్నారు. కరోనా సమయంలోనూ ఈ శ్మశానంలో కులాలకు, మతాలకు అతీతంగా మృతదేహాలు ఖననం చేశారని గుర్తు చేశారు. ముస్లిముల మత విశ్వాసాల ప్రకారం చనిపోయి సమాధి చేయబడిన వారి ఆత్మలకు అంతిమ దినాన ప్రళయ దినాన అల్లాఘ వారి ఆత్మలు సమాధుల్లో నిద్రిస్తుంటాయని చెప్పారు. నగరపాలక సంస్థ రోడ్ల విస్తరణలో భాగంగా మసీదుకు చెందిన శ్మశాన గోడను 12 అడుగుల మేర లోపలికి స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించారని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని అంగీకరించకుండా పలుసార్లు ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషాకి అధికారులకు తెలియజేశామని అయినా ప్రభుత్వం రూ .7 కోట్ల 80 లక్షలను నష్టపరిహారంగా వక్ఫ్ బోర్డుకు కేటాయించారని చెప్పారు. కానీ ఎన్ని కోట్లు ఇచ్చినా సమాధులను తొలగించే ప్రసక్తే లేదంటూ ముస్లిములు అంగీక రించలేదని పేర్కొన్నారు. అనంతరం కమిషనర్, ముస్లిం మత పెద్దలతో జరిగిన చర్చలలో కలెక్టర్, అందరి ఆమోదం మేరకు చర్యలు తీసుకుం టామన్నారు. సమావేశంలో అమీర్ బాబు, ఎస్ ఏ సత్తార్, నాసిర్, అహ్మద్ అలీ ఖాన్, దస్తగిరి, అక్రమ్, షా మహమ్మద్, ఇమ్రాన్, తౌసిఫ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సలావుద్దీన్

డిఎను ప్రకటించాలి : ఎపిటిఎఫ్

కడప అర్బన్ : ముఖ్యమంత్రి ఉద్యోగుల సమావేశంలో ప్రకటించినట్లు ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు దసరా పండుగకు కరువు బత్యం (డిఎ) ను ప్రకటించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యామ్ సుందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎపిటిఎఫ్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టులో జరిగిన ఉద్యోగుల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2022, జులైకు సంబందించిన డిఎను దసరా పండుగకు చెల్లిస్తానని ప్రకటించారని పేర్కొన్నారు. 2018 నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు రావాల్సిన కరువుబత్యం బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. 11వ పిఆర్‌సి బకాయిలను విడతల వారీగా కాకుండా ఒకే వాయిదాలో చెల్లించాలన్నారు. జిపిఎస్ విధానాన్ని రాష్టంలోని ఉద్యోగులందరూ వ్యతిరేకిస్తున్నారన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం మినహా వేరే ప్రత్యామ్నాయ విధానాన్ని అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. ఉద్యోగులు తాము దాచుకున్న పిఎఫ్,ఎపిజియల్ఐ మొత్తాల ఋణాల కోసం దరఖాస్తు చేస్తే నెలల తరబడి చెల్లించడం కుండా జాప్యం చేస్తున్నారని చెప్పారు. సరెండర్ లీవును నగదుగా మార్చుకోవడానికి దరఖాస్తు చేసి ఏడాది పూర్తయినా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెలా 1న వేతనాలను,పెన్షన్లను చెల్లించాలని డిమాండ్ చేశారు.

శాశ్వతకీర్తిని సంపాదించుకున్న 'జానమద్ది'

కడప అర్బన్ : 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ స్మారకంగా గ్రంథాలయాన్ని నిర్మించి లోకంలో శాశ్వతకీర్తిని సంపాదించుకున్న మహోన్నతవ్యక్తి డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రి అని యోగి వేమన విశ్వవిద్యాలయం విసి ఆచార్య చింతా సుధాకర్ పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో శుక్రవారం సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయ వ్యవస్థాపకులు డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రి 99వ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా విసి, పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధనకేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి, పరిశోధన కేంద్రం సిబ్బంది, పాఠకులు కలసి పరిశోధన కేంద్రం ప్రాంగణంలోని హనుమచ్ఛాస్త్రి కాంస్య విగ్రహానికి, సమావేశమందిరంలోని జానమద్ది చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. అనంతరం విసి మాట్లాడుతూ నగరంలో సి.పి.బ్రౌన్ సాహిత్యయజ్ఞం జరిపిన ప్రదేశంలో తెలుగునేలలోనే మొట్ట మొదటగా బ్రౌన్ స్మారక భవనాన్ని నిర్మించడం విశేషమన్నారు. జానమద్ది హనుమచ్ఛాస్త్రి పాఠశాల విద్యార్థులు మొదలుకుని సమాజంలోని ఉదార హృదయుల్కెన దాతలెందరినో ఈ గ్రంథాలయ నిర్మాణమనే మహాయజ్ఞంలో భాగస్వాములను చేశారని, ఎందరెందరో సాహితీవేత్తల నుండి అరుద్కెన అనేక గ్రంథాలు సేకరించి, బ్రౌన్ గ్రంథాలయాన్ని ఒక గొప్ప విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దారన్నారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధనకేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, డాక్టర్ చింతకుంట శివారెడ్డి, గ్రంథపాలకులు ఎన్.రమేశ్‌రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, మౌనిక, సిబ్బంది నీలకంఠేశ్వర్, హరికృష్ణ, రాణి, అరుణ, పాఠకులు డాక్టర్ గానుగపెంట హనుమంతరావు, భూపతి రాయల్, ప్రసాద్, మధుబాబు, కొత్తపల్లె రామాంజనేయులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి అలంకరణలో శ్రీచౌడేశ్వరి

కడప సిటీ : విజయదశమి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా కడప నగరంలోని యర్రముక్కపల్లె శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మ వారు శుక్రవారం శ్రీ సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను కనుల పండువగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల ఆరవ రోజు శ్రీ చౌడేశ్వరిదేవి సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కళ్యా సుదాకర్ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఒబిసి మహిళలకు అన్యాయం

ప్రజాశక్తి-కడప సిటీ

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకున్న మహిళా రిజర్వేషన్ మహిళా రిజర్వేషన్ బిల్లులో దేశంలోని మహిళల్లో 50 శాతానికి పైగా ఉన్న ఒబిసి మహిళలకు తీరని అన్యాయం జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్రావు అన్నారు. శుక్రవారం స్థానిక హరిత హోటల్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారిక లక్ష్యంగా బిల్లును ప్రవేశపెడతామన్న ప్రభుత్వ వాదనలో పస లేదన్నారు. ఎందుకంటే మొత్తం మహిళల్లో 65 శాతం మహిళలను శాసనాలు రూపొందించే వ్యవస్థల నుండి దూరం చేసి మహిళా సాధికారిత సాధిస్తామని చెప్పటం పెద్ద బూటకమని చెప్పారు. మహిళా రిజర్వేషన్లు ఒబిసి మహిళలకు జనాభా దామాషా ప్రకారం కోటా కల్పించాలని సూచించారు. చట్టసభల్లో ఒబిసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తూ సవర్ణ బిల్లును పార్లమెంటులో తక్షణమే ప్రవేశపెట్టి ఆమోదింపజేసి 2024 సాధారణ ఎన్నికల్లోనే అమలు జరపాలన్నారు. ప్రస్తుత జాతీయ జనగణనలో భాగంగానే ఒబిసి జన గణన కులాలవారీగా సేకరించాలన్నారు. యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, కడప జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నటరాజ్, నాగయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకాని త్రివిక్రమ్ యాదవ్, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జయశ్రీ, పస్తుం అంజి,నగర అధ్యక్షులు నరసింహా, నగర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, రంగయ్య, మునిరత్నం గౌడ్, పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న కేశన శంకర్రావు

ఇంటింటికి కరపత్రాల పంపిణీలో టిడిపి నాయకులు

పేదల పక్షపాతి చంద్రబాబు

- టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మీరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

పేదల పక్షపాతి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మీరెడ్డి అన్నారు. శుక్రవారం బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా రామరాజు పల్లెలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి మేనిఫెస్టో పేదలకు ఒక వరమని తెలిపారు. అన్ని వర్గాల వారికి ప్రయోజనం చేకూరేలా మేనిఫెస్టోను రూపొందించాలని చెప్పారు. టిడిపిని అధికారంలోనికి తీసుకొచ్చేందుకు ప్రజలు ప్రతిన బోనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి అమీర్ బాబు, మన్మోహన్ రెడ్డి మన్మోహన్ రెడ్డి, నాయకులు ఓబుల్ రెడ్డి, ఆమూరి బాలదాసు, కొండా సుబ్బయ్య, నాసర్ అలీ, లింగాల శివశంకర్ రెడ్డి, నాగేంద్ర నాయుడు, మీనాక్షి, ఉమా, స్వర్ణలత, నిర్మలమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలమైన రోడ్లు హర్షణీయం

ప్రజాశక్తి- కడప అర్బన్

నగర అభివృద్ధిలో భాగంగా, ప్రజా ప్రతినిధులు అధికారులు, విశాలమైన రోడ్లు సర్కిళ్లను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని మరియాపురం చర్చి కమిటీ సభ్యులు జోసెఫ్, శాంతి సేవ సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మరియాపురం క్రిథిడల్ సర్కిల్‌లో మీడియాతో మాట్లాడారు. నగరం మతసామరస్యానికి ప్రతీక అన్నారు. నగరంలో వివిధ మతాలు, వివిధ జాతులు, వివిధ వర్గాల ప్రజలు ఐక్యంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. మాసాపేట సర్కిల్‌లో హిందువులకు సంబంధించిన దేవుని కడప ఆలయ నమూనాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. అలాగే అల్మాస్ పేట సర్కిల్ లో ముస్లిం మతానికి సంబంధించిన దర్గా నమూనాను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. క్రైస్తవ ప్రజలు ఎక్కువగా నివసించే మరియాపురం సెయింట్ మెరిస్ క్రిథిడల్ సర్కిల్ వద్ద నుంచి క్రైస్తవ మతానికి సంబంధించిన నమూనాలు లేకపోవడం విచారకరమన్నారు. గతంలో ఇదే ప్రాంతంలో చర్చి నమూనా ఉండేదనిచ మళ్లీ యధావిధిగా పునరుద్ధరించాలని కోరారు. క్రైస్తవ మనోభావాలను గౌరవించాలని పేర్కొన్నారు. అన్ని మతాలను సమ దృష్టితో చూసే విధంగా పాలకులు అధికారులు చర్చి నమూనాను ఏర్పాటు చేయాలని కోరారు. చర్చి నమూనాకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి అంజాద్ బాషా, కలెక్టర్ విజయరామ రాజు, కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చందును కలిసి వినతి పత్రాలు ఇవ్వనున్నామని తెలిపారు.

ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రభుత్వం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా, నగర ప్రధాన కార్యదర్శులు మనోహర్, వెంకటసుబ్బయ్య ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం పట్ల హర్షం తెలిపారు. ఎన్నికల ముందు అందరిని రెగ్యులర్ చేస్తామన్న హామీ మేరకు 2023 వరకు పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని పేర్కొన్నారు.

వాసవీమాతను దర్శించుకున్న ఎంపీ

ప్రజాశక్తి - వేంపల్లె



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంపీ అవినాష్‌రెడ్డి

స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వాసవీ మాతను దర్శించుకున్నారు. ఆర్య కుల ఇంద్రకంటి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు ఎంపీకి ఘన స్వాగతం పలికారు. శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి రవికుమార్‌రెడ్డి, ఎపిఐఐసి డైరెక్టర్ చంద్రఓబుల్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపిపి లక్ష్మిగాయిత్రి, దేవస్థాం ఛైర్మన్ కుళాయిల వెంకటేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర, ఎంపిటిసిలు, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

అలరించిన గ్రామోత్సవం

ఎర్రగుంట్ల : పట్టణ పరిధిలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం శ్రీ సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారికి బిందె సేవ గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన కోలాటం అందరినీ అలరించింది.

కోలాటం ప్రదర్శిస్తున్న మహిళలు

సరస్వతీదేవి అలంకారంలో అంకాలమ్మ అమ్మవారు

పులివెందుల రూరల్ : పులి వెందుల పట్టణ నడిబొడ్డున వెలసిన అంకాలమ్మ తల్లి ఆలయంలో దేవీ శరన్నవరాత్రుల వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహి స్తున్నారు. ఇందులో భాగం గా శుక్రవారం సాయంత్రం అమ్మవారిని సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటీ ఛైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులు తగు చర్యలు తీసుకున్నారు.

మైదుకూరు అమ్మవారికి ఆండాల్ కిరీటం బహూకరణ

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి దాదాపు 1.250 కిలోల మధురై ఆండాల్ వెండి కిరీటాన్ని శుక్రవారం వంకదార వసంతమ్మ, కుమారులు సురేష్, నిరంజన్, శ్రీ వాసులు, రఘు కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సూరిశెట్టి శివవేంకట ప్రసాద్‌గుప్త హర్షం వ్యక్తం చేశారు. వంకదార కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజ లు చేయించి ఘనంగా సన్మానించారు. సెక్రెటరీ దరిశా వరహాలుగారి సునీల్, కోశాధికారి ఎలిశెట్టి గురుప్రసాద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



వెండి కిరీటాన్ని అందజేస్తున్న వంకదార కుటుంబసభ్యులు

జీవాలకు టీకాలు తప్పక వేయించాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

టీకాలపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శ్రీనివాస

జీవాలకు పిపిఆర్ టీకాలు తప్పక వేయించాలని మండల పశువైద్యాధికారి వాసా శ్రీనివాస తెలిపారు. తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం ఆయన శ్రీనివాస ఆధ్వర్యంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు, పశు పెంపకం దారులు జీవాలకు టీకాలు వేయించాలన్నారు. టీకాలు వేయడం వల్ల గొర్రెలు, మేకల్లో పారుడు రోగాన్ని నివారించవచ్చన్నారు. ఆరోగ్యంగా పెరుగుతాయన్నారు. ప్రతి గొర్రె, మేకకు చెవి కమ్మలు వేసుకోవాలని సూచించారు. గొర్రెల కాపరులు, యజమానులు, గొర్రెలు, మేకల సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు.

నగిరిగుట్టలో గడపగడపకూ..

పులివెందుల రూరల్ శుక్రవారం పట్టణంలోని శ్రీరామ టెంపుల్ సచివాలయం పరిధిలోని నగిరిగుట్టలో మున్సిపల్ ఇంఛార్జ్ వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ చిన్నప్ప, హాల్ గంగాధర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ హాఫీజ్ నాయకులతో కలిసి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి, కౌన్సిలర్లు పార్వతమ్మ కిషోర్, లక్ష్మీ ప్రసన్న, గుల్జార్, కో-ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, నాయకులు దేరంగుల చంద్రమౌళి, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండలంలోని ఆర్.గొల్లపల్లి గ్రామానికి చెందిన పాలకొండయ్య(19) శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అవసర నిమిత్తమై బైక్‌పై జీవి సత్రం వెళుతుండగా.. మైదుకూరు నుంచి బ్యాటరీ లోడ్‌తో వస్తున్న బొలేరో వాహనం జెడ్.కొత్తపల్లె గ్రామ సమీపాన అదుపు తప్పి బైక్‌ను ఢీకొంది. దీంతో బైక్‌పై వెళుతున్న పాల కొండయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. వెన్నకే ఆగి ఉన్న మరో ద్విచక్ర వాహనం, ఆటో ధ్వంసమయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

మృతి చెందిన పాలకొండయ్య

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

రూ.1లక్ష 20వేల విలువగల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ పోలీసులు శుక్రవారం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. అందిన సమాచారం మేరకు ఎస్ఐలు చిరంజీవి, శివప్రసాద్ తమ సిబ్బందితో ప్రొద్దుటూరు-రాజుపాలెం రోడ్డులోని కె.సి.కెనాల్ దగ్గరలోని కామిరెడ్డి నాయన దేవాలయం వద్ద జీపులో వెళ్తుండగా ఇరువురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. పోలీస్ జీపును చూడగానే వారి వద్ద నున్న బ్యాగులను వదిలివేసి పారిపోయారు. పంచాయతీదారుల సమక్షంలో బ్యాగులను తెరిచి చూడగా అందులో భైంజర్స్‌ప్రైడ్-750ఎంఎల్ 6 బాటిళ్లు, జానీవాకర్ రెడ్‌లేబుల్-750ఎంఎల్ 26బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సమాచారాన్ని సేకరించి అక్రమ మద్యాన్ని పట్టుకున్నందుకు గాను ఇరువురు కానిస్టేబుళ్లను క్యాష్ రివార్డుతో సత్కరించారు.

స్వాధీనం చేసుకున్న మద్యంతో పోలీసులు

నాగనాధేశ్వర ఆలయ దారి.. అధ్వానం

ప్రజాశక్తి - ఖాజీపేట

శైవ క్షేత్రాల్లో ఒకటిగా పేరుగాంచిన నాగ నాధేశ్వర ఆలయం సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. ఈ ఆలయం దేవదాయ శాఖ పరిధిలో ఉన్నప్పటికీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని భక్తులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని పుల్లూరు పంచాయతీలో ఉన్న నాగనాధేశ్వర ఆలయ దారి అధ్వానంగా మారింది. గతంలో ఈ ఆలయానికి భక్తులు మెట్ల మార్గం ద్వారా వెళ్లేవారు. నాలుగేళ్ల క్రితం దాతల సహకారంతో కొండపైకి దారిని ఏర్పాటు చేశారు. ఈ మార్గం ద్వారా కొండపైకి చేరుకునేందుకు సులువుగా ఉండేది. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు సైతం కొండపైకి సులువుగా చేరుకునేవారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వ హయాంలో కొండపైకి కొంత భాగం మాత్రమే సిమెంటు దారిని ఏర్పాటు చేశారు. మిగిలిన సగ భాగం దారంతా పెద్దపెద్ద రాళ్లతో అధ్వానంగా ఉంది. ప్రతి ఏటా కార్తీక మాసంలో భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి వస్తుంటారు. భక్తుల ద్వారా ఆలయానికి తగినంత ఆదాయం సమకూరుతున్నా కనీస సదుపాయాలు కరువయ్యాయని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయానికి వేలం పాట ద్వారా తగినంత ఆదాయం సమకూరుతున్నా సమస్యల మీద దృష్టి పెట్టడం లేదని విమర్శిస్తున్నారు. కొండపైకి వెళ్లేందుకు సగభాగం దారి అధ్వానంగా ఉందని, బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నా.. దేవదాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు గానీ పట్టించుకోవడంలేదు. ఈ ఏడాది కార్తీకమాస ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని రహదారికి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినా బాగు చేయాలని భక్తులు కోరుచున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాల్సి ఉంది.

అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం : ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

వైసిపి ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గోపవరం పంచాయతీ ఉప సర్పంచ్‌గా రమాదేవి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గతంలో గోపవరం పంచాయతీ ఎన్నికలలో వైసిపిని ప్రజలు విశేషంగా ఆదరించారన్నారు. పదేళ్లుగా తమ పార్టీకే ప్రజలు పట్టం కడుతున్నారని, ఇది ఆనందకరమైన విషయమన్నారు. ఇటీవల సర్పంచ్ ఎన్నికలలో మోషే సర్పంచ్‌గా నిలవగా పెత్తందారుల వారికి ఉప సర్పంచ్ పదవి దక్కగా ఆ రోజే అప్పటి ఉప సర్పంచ్ రాఘవరెడ్డికి రెండున్నర సంవత్సరాలు, తర్వాత బిసి మహిళ రమాదేవికి ఆ పదవి ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఆ ప్రకారం రాఘవరెడ్డి పదవికి రాజీనామా చేయడం, రమాదేవి ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహ రెడ్డి, గోపవరం సర్పంచ్ మోషే, మాజీ సర్పంచ్ దేవీప్రసాద్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాఘవరెడ్డి, ఎంపిటిసిలు ఓబయ్య యాదవ్, భూసం రవి, ఆసం దస్తగిరిరెడ్డి, వార్డు మెంబర్స్ ఆదినారాయణరెడ్డి, మధు, సిద్దయ్య, నాయకులు కొండయ్య, వెంకట రాముడు, సురేష్, శరత్‌బాబు, అజీజ్, తిరుమలయ్య, సురేష్, జాకీర్, శివారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే వైసిపి ప్రభుత్వ ఆశయం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ప్రజారోగ్యమే ప్రభుత్వ ఆశయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రారంభించారని మున్సిపల్ వైసిపి ఇన్చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వెంకటాపురం సచివాలయం పరిధిలో బాకరాపురం, జయమ్మ కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ రకాల వ్యాధులకు వైద్యులు పరీక్షలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, బోగ్గిటి విజయ్ నాయుడు, కోడి రమణ, వైసిపి నాయకులు డేనియల్ బాబు, కమిషనర్ నరసింహారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళి, సచివాలయ, అంగన్వాడీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు పరిశీలిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

ఇంటి వద్దకే వైద్య సేవలు

వేంపల్లె : జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల ఇంటి వద్దకే వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని ఎపిఐఐసి డైరెక్టర్ చంద్రఓబుల్‌రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలోని 6వ సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి ఆదినారాయణరెడ్డి, సచివాలయం కన్వీనర్ నాగేష్, గంగాధర్, వార్డు మెంబర్ సునీల్, నరసింహ గౌడ్, సచివాలయ కార్యదర్శి చరణ్, వైద్య సిబ్బంది, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా శేషేంద్ర శర్మ జయంతి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

50కి పైగా రచనలు చేసిన యుగకవి గుంటూరు శేషేంద్ర శర్మ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయసేవా కేంద్రంలో శర్మ చిత్రపటానికి ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, రచయిత జింకా సుబ్రహ్మణ్యం పూల మాలవేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా నంద్యాల డిగ్రీ కళాశాల సహాయ ఆచార్యులు కాటంరెడ్డి రామలింగారెడ్డి మాట్లాడుతూ శర్మ రచించిన నా దేశం-నా ప్రజలు, కాలరేఖ కావ్యాలు హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ, ఉర్దూ వంటి భారతీయ భాషలేకాక నేపాలీ, గ్రీకు లాంటి విదేశీ భాషల్లో కూడా అనువాదం అయ్యాయన్నారు. నాదేశం-నాప్రజలు కావ్యం నోబెల్ నామినేట్‌కు ఎంపికైందన్నారు. వీరి రచనల్లో ఎక్కువగా రైతులు, మట్టి, చమట, శ్రామికులు కవితా వస్తువులుగా తీసుకున్నారన్నారు. కవిగానే కాక విమర్శకుడు, వ్యాస రచయితగా గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు, వారాది మధు, సాహితీప్రియులు సుబ్రహ్మణ్యం, రాముడు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న అభిమానులు

బిసిల నిజమైన నేస్తం కాంగ్రెస్

ప్రజాశక్తి - వేంపల్లె

బిసిలకు నిజమైన నేస్తం కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1970 జులై 23న బిసిలకు విద్య, ఉద్యోగాల్లో 25 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సిఎం కాసు బ్రహ్మానందరెడ్డి జిఒ 1793 జారీ చేశారన్నారు. తద్వారా లక్షలాది మంది బిసిలు ఉన్నత చదువులతో ఉద్యోగాలు పొందారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు 1960లో బిసి కమిషన్, 1974లో బిసి కార్పొరేషన్, 1975లో బిసి డైరెక్టరేట్, 2006లో వడ్డెర కార్పొరేషన్, 2009లో ఉప్పర, వాల్మీకి, పూసల, భట్రాజుల కార్పొరేషన్లను ఏర్పాటు చేసిందన్నారు. బిసి హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, స్టడీ సెంటర్లు, దోబీ ఘాట్లు, గొర్రెల బీమా వాటిని ఏర్పాటు చేసిందన్నారు. బిసిల పట్ల వైసిపి, టిడిపిలది కపట ప్రేమ అన్నారు. బిసిల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే బిసి కార్పొరేషన్లకు నిధులు, విధులు, అధికారాలు ఇవ్వాలని వైసిపి ప్రభుత్వాన్ని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. 2008లో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బిసి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాన్ని కాంగ్రెస్ ప్రారంభించారన్నారు.

మాట్లాడుతున్న తులసిరెడ్డి



డిటికి వినతిపత్రమిస్తున్న నాగరాజు, ప్రజలు

రేషన్ బియ్యం అందించాలని వినతి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

సంజీవ్‌నగర్‌లో రేషన్ బియ్యం అందించాలని శుక్రవారం ఆ ప్రాంతవాసులు స్థానిక డిప్యూటీ తహశీల్దార్ మనోహర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. వీరికి మద్దతుగా రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు మాట్లాడుతూ సంజీవ్‌నగర్‌లో దాదాపు 200 కుటుంబాలకు రెండు నెలలుగా రేషన్ బియ్యం అందడం లేదన్నారు. వీరంతా రేషన్ బియ్యంపైన ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రతి గడపకూ రేషన్ బండిని పంపిస్తున్నామని గొప్పలు పలుకుతోందన్నారు. కూలి పనులు చేసుకుని బతికేవారు.. పనులకు పోకుండా రేషన్ బండి కోసం ఎదురుచూస్తూ, పండగ పూట కూడా పచ్చులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సచివాలయంలో పలుమార్లు అధికారులకు చెప్పినా ప్రయోజనం లేదన్నారు. సమస్యను స్థానిక కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లినా కూడా ఫలితం లేదన్నారు. అధికారులు స్పందించి పేదలకు రేషన్ బియ్యం అందించాలని నాగరాజు కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి

అధికారుల సమావేశంలో ఓఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పాడా ఓఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక పాడా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వివిధ శాఖల అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మోడల్ టౌన్ పనులను నిర్ణయించిన సమయానికి పూర్తి చేయాలన్నారు. పట్టణంలో జరుగుతున్న సిటీ సెంట్రమ్, షాపింగ్ కాంప్లెక్స్, ఉలిమెల్ల చెరువు సుందరీకరణ పనులు, మినీ సెక్రటరేయట్, జంక్షన్‌లను ఆధునికీకరణ వంటి అభివృద్ధి పనులు క్షేత్రస్థాయి ఏ దశలో ఉన్నాయో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో వేగం తగ్గిన అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎఇ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, ఎడి శ్రీకాంత్‌రెడ్డి, ఇఇలు సిద్ధారెడ్డి, విజయ్‌భాస్కర్, మున్సిపల్, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అనిల్‌కుమార్‌రెడ్డి

Before The I Addl. Motor Accidents Claims Tribunal : Nellore

M.V.O.P.No. 619 / 2022

1. Babunuru Lakshmi
and 2 others - Claimants

Vs

1. Naanbala Venkata Subbamma
and 1 others - Respondents

Notice to 1st Respondent

Naanbala Venkata Subbamma,
(Owner of Motor Cycle KTM DUKE),
W/o Late **Naanbala Sudharshan Babu,**
R/o.19/302, J.M. Street, Kadapa,
Y.S.R. District-516001.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై యాక్సిడెంట్ నష్టపరిహారము కోరుతూ పైన తెలిపిన కోర్టులో పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే10-11-2023** దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవల సినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

తాటి వెంకట కళ్యాణ్ కుమార్, బి.ఎ., బి.ఎల్.,
మేకపాటి శ్రీనివాసులు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

NAME CHANGE

My Son's Name BOMMANA BOINA REDDY VENKATA NITHYA POOJA VYAS is Chan ged as BOMMANABOYINA RISHI.
FATHER: BOMMANABOYINA SUBBAIAH.
MOTHER: BOMMANABOYINA SUBBARATHNAMMA.
D.No.15/247, Bestha Colony, Chennur (V) & (M), YSR KADAPA (Dt.), A.P.-516162. Cell:9440691980.

మహారాజశ్రీ శ్రీకాళహస్తి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. NO. 364 / 2022

జి. ధనలక్ష్మి వగైరా ....వాదులు
మరియు
పి. పద్మమ్మ వగైరా ....ప్రతివాదులు

సమన్లు

D1. పాణెం పద్మమ్మ, D/o. నరసయ్య, బ్రాహ్మణపల్లి గ్రామం, గోపవరం మండలం, వై.యస్.ఆర్. కడప జిల్లా.
D2. పాణెం అభిలాష్, S/o పాణెం పద్మమ్మ, బ్రాహ్మణపల్లి గ్రామం, గోపవరం మండలం, వై.యస్.ఆర్. కడప జిల్లా.

పై కేసు నందు 1,2 ప్రతివాదులు అయిన మీకు తెలియజేయడం ఏమనగా పై కేసులోని వాదులు చనిపోయిన గారపాటి నరసింహులుకు వారసులుగా ప్రకటించమని పై కోర్టు నందుపై తెలిపిన కేసును దాఖలు చేయడమైనది. కోర్టు వారు ఎన్ని పర్యాయాలు సమన్లు మీకు పంపినను మీకు చేరనందున కోర్టు ఉత్తర్వులు మేరకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. పై కేసు వాయిదా 4-11-2023న మీ హాజరు కోరుతూ వాయిదా వేయడమైనది. కావున మీరు గానీ, మీ తరపున లాయరు గానీ పై తెలిపిన కోర్టునందు 04-11-2023న ఉదయం 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవచ్చును. అట్లు మీరు గానీ, మీ తరపున లాయరు గానీ హాజరు కాకున్నా మీ పరోక్షములో కేసు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఇట్లు,
సి. వెంకటస్వామి,
వాదుల తరపు న్యాయవాది, శ్రీకాళహస్తి.

వైసిపిలో 20 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - జమ్మలమడుగు

వైసిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, నాయకులు

తెలుగుదేశం పార్టీకి చెందిన 20 కుటుంబాలు శుక్రవారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరాయి. స్థానిక వైసిపి పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి షేక్ మహమ్మద్ రఫీ స్వగృహంలో ఆ కుటుంబాల వారు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. మహమ్మద్ రఫీ, నాగేంద్రతోపాటు పలువురికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చూసి వైసిపిలో చేరుతున్నట్లు తెలిపారు. పేదల సంక్షేమం కోసం సిఎం జగన్ అనేక పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. టిడిపి విధానాలను నచ్చక తాము పార్టీ మారామన్నారు. రానున్న 2024 ఎన్నికలలో ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి విజయనికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లా జానీ, ఇండస్ట్రియల్ డైరెక్టర్ మార్బుల్ శీను, టూరిజం డైరెక్టర్ లోగిడి జయన్న, వార్డు కౌన్సిలర్ షామీర్, బుజ్జి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటో ఫైనాన్షియల్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పట్టణంలోని ఆటో కార్మికుల పట్ల కొన్ని ఆటో ఫైనాన్షియల్ కంపెనీలు వేధింపులకు పాల్పడుతున్నాయని, వాటిని ఆపాలని సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు గోపాలదాస్. ఏసుదాసు, దాసరి విజయ్ కోరారు. స్థానిక ఎన్‌జిఒ హోంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆటో ఫైనాన్స్‌లో కార్మికులు కొన్ని ఆటోలను ఫైనాన్స్ రూపంలో కొనుగోలు చేసుకుని, తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నాయన్నారు. ఫైనాన్స్ వారికి ఇఎంఐ రూపంలో ప్రతినెల కొంత నగదు చెల్లించుకుంటూ వస్తున్నారు. అయితే కుటుంబ పోషణ భారం నిమిత్తం 1,2 నెలలు చెల్లించలేదని అధికంగా పెనాల్టీ వేసి కట్టించుకుంటున్నారని తెలిపారు. అంతేకాక అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కంతుల కోసం కార్మికులను వత్తిడికి గురి చేస్తు న్నారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

రూపాయికే వైద్యం.. అనిల్‌కుమారెడ్డి నైజం

అనతికాలంలోనే ప్రజల్లో మంచి పేరు ..

ప్రజాశక్తి - కొండాపురం

నేటి సమాజంలో రూపాయి విలువ పడిపోతుండగా.. రూపాయికి విలువ ఉందంటూ వైద్యం చేస్తున్నారు డాక్టర్ చామల అనిల్ కుమార్‌రెడ్డి. కొండాపురం మండలం ముచ్చుమర్రి గ్రామానికి చెందిన చామల రామ లింగారెడ్డి, సుబ్బలక్షుమ్మ దంపతుల కుమారుడు డాక్టర్ అనిల్ కుమార్‌రెడ్డి. ఆయన 2003లో లండన్‌లో డాక్టర్‌గా వైద్య వృత్తిని ప్రారంభించారు. అనంతరం ఉన్నత విద్యను .2009లో పూర్తి చేసి ప్రొఫెసర్‌గా పనిచేశారు. అయితే మాతృగడ్డపై వైద్య సేవలు అందించాలనే దృక్పథంతో 2020లో కరోనా సమయంలో తాడిపత్రిలో ఆస్పత్రిని ప్రారంభించారు. రూ.100కే కరోనా వైద్యం అందించి బాధిత ప్రజలకు అండగా నిలిచారు. అచిర కాలంలోనే అనిల్‌కుమార్‌రెడ్డి మంచి వైద్యులుగా పేరు తెచ్చుకున్నారు. నేటి సమాజంలో వైద్యం సామాన్య ప్రజలకు అందని తరుణంలో.. తానున్నానని పేదలకు ధైర్యం చెబుతూ ఒక్క రూపాయికే వైద్యం చేస్తానంటూ గ్రామాల్లోకి వెళుతున్నారు. బిపి. చక్కెర వ్యాధి, కొలెస్ట్రాల్, కిడ్నీ వంటి ఖరీదైన పరీక్షలు చేసి అందని మన్ననలు పొందుతున్నారు. ఇలాంటి డాక్టర్ సమాజంలో ఎంతో అవసరమని, రూపాయి డాక్టర్ అని ప్రజలు కొనియాడుతున్నారు.

రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుంది

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ప్రజలతో బిటెక్ రవి, నాయకులు

రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందని మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి తెలిపారు. మండలంలోని బిదనంచర్ల గ్రామంలో శుక్రవారం ఆయన బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కేవలం సంక్షేమ పథకాలకు బటన్ నొక్కి పెడుతూ ప్రజలను మోసగిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ అజ్జుగుట్ట రవితేజరెడ్డి, టిడిపి నాయకులు పవన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE: KADAPA

Insolvency Petition No. 34 of 2019.

Between:
Panakanapalli Rama Krishna Reddy, son of P.Valasi Reddy, Hindu, aged about 60 years, business, residing in D.No.62/19, Marathi street, Hamlet of Akkayapalli, Kadapa City and District.
...Petitioner

And

8. Chetluru Sreenath, Son of C.Krishna Murthy, Hindu, aged about 61 years, Retired employee, residing in 4/362, Ravindra Nagar, Kadapa City.
9. Murasani Sudhakara Reddy, Son of M.Narayana Reddy, Hindu, aged about 64 years, Retired employee in A.P.S.R.T.C. residing in D.No.45/428-17, Balajinagar,Kadapa City.
25. K. Vasudeva Reddy, Son of Venkata Rami Reddy, aged about 54 years, Finance Business, Hindu, residing at D.No. 17/262, Ravindra Nagar, Kadapa city
34. V.Kasi Viswanadha Reddy Son of V. Sankar Reddy, (Cycle shop) Hindu, aged about 35 years, Business, 41st Division, residing at 51/48, Ravindra Nagar, Kadapa City.
36. B.Sankaraiah, Son of Guravaiah, aged about 60 years, Hindu, working as Mastry, residing at D.No. 2/324, Tilak Nagar, Akkayapalli, Kadapa City.
41. A. Achamma, Wife of late A. Gangi Reddy, aged about 64 years, Hindu, House wife, residing at D.No. 56/107, Akkayapalli, 46th Division, Kadapa City.
43. Vellala Jaya Krishna Reddy, Son of V. Pulla Reddy, aged about 59 years, Government employee, Hindu, residing at D.No. 46/120, Balaji Nagar, Rayaaseema grammena bank .near urdu medium school,Ravindra Nagar Post, Kadapa City.

...Respondents No.8,9,25,34,36,41,43.

NOTICE TO RESPONDENTS Nos. 8,9,25,34,36,41,43.

Please take notice that the petitioner have filed the above I.P. is filed against you for losses in the businesses, the respondents are trying to detain the petitioner, for repayment of the amounts borrowed from them and the case stands posted for your appearance either personally or through an advocate, at 10.30 A.M. on **30.11.2023** before the said court and if you fail to appear, matter will be decided exparte.

//By Order of the Honourable Court//

M.SURESH KUMAR, M.A.,B.L.,
Advocate, Kadapa.
Cell: 9440673990.